ఎమ్మెల్యే వివేకానంద్‌ను గెలిపించుకోవాలి

సమావేశంలో మాట్లాడుతున్న నిజాంపేట్ డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్‌యాదవ్, పాల్గొన్న రంగరాయప్రసాద్, కార్పొరేటర్ రవికిరణ్

దుండిగల్, అక్టోబర్ 22 : ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గడపగడపకూ తీసుకెళ్లి వచ్చే ఎన్నికల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను మరోసారి భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటి మేయర్ ధన్‌రాజ్‌యాదవ్ పిలుపునిచ్చారు. ఆదివారం 11వ డివిజన్ పరిధిలో పాలంపల్లి విల్లాస్‌లో బూత్‌స్థాయి కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ కార్యకర్తలకు ఎన్నికల్లో గెలుపుపై దిశా నిర్దేశం చేశారు. సమావేశంలో పార్టీ డివిజన్ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్, స్థానిక కార్పొరేటర్ రవికిరణ్, అనుభంద కమిటీల సభ్యులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

బతుకమ్మ సంబురాలు

కుత్బుల్లాపూర్ విలేజ్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

సంక్షేమ పథకాలకు ఆకర్శితులై బీఆర్ఎస్‌లో చేరికలు

- బీఆర్ఎస్‌లోకి దండుకడుతున్న వందలాది బీజేపీ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు
- కార్యకర్తలకు అండగా ఉంటాం : కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

కుత్బుల్లాపూర్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకుడు సుగుమల్ల బాలయ్య, ఆయను అనుచరులను బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకాందన్, పాల్గొన్న మాజీ కార్పొరేటర్ కేఎం గౌరీశ్

దుండిగల్/కుత్బుల్లాపూర్/జగద్గిరిగుట్ట, అక్టోబర్ 22 : మతతత్వ బీజేపీ, చేతగాని కాంగ్రెస్ పార్టీలతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి ఒరిగేదేమీ లేదని, సీఎం కేసీఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్శితులై వేలాదిగా బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. ఆదివారం నియోజకవర్గంలోని కుత్బుల్లాపూర్, రంగారెడ్డినగర్, గాజులరామారం డివిజన్ల నుంచి కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుంచి కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో భారీ సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్, కార్యదర్శి సత్తిరెడ్డి, మాజీ కౌన్సిలర్ కిషన్‌రావు, సుధాకర్‌గౌడ్, సంపత్‌గౌడ్, వెంకటేశ్, అంజనేయులు, వెంకటేశ్, బాలయ్య పాల్గొన్నారు.

* కుత్బుల్లాపూర్ డివిజన్‌లో మాజీ కార్పొరేటర్ కేఎం గౌరీశ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత సుగుమళ్ల బాలయ్య, ఇంద్రసింగ్‌నగర్ మాజీ అధ్యక్షుడు మన్నె సత్తయ్య నేతృత్వంలో 100 మంది కార్యకర్తలు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ సమక్షంలో చింతల్‌లోని క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్‌లో చేరారు.

*కుత్బుల్లాపూర్ డివిజన్ ద్వారకానగర్ నుంచి నార్ల కంటి సందీప్, వంశీ, కార్తిక్, ప్రవీణ్, సత్య, భాషా, యాసిన్, మహేశ్, తిరుపతి, గణేశ్, సాయితేజతోపాటు వంద మంది కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు.

*రంగారెడ్డినగర్ డివిజన్ ఇందిరాగాంధీనగర్, గురుమూర్తినగర్‌కు చెందిన కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుంచి వంద మంది కార్యకర్తలను ఎమ్మెల్యే బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నవాజ్, వెంకట్, నంద కిశోర్, రియాజ్, నియాజ్, ప్రభాత్, జాకీర్, మింటూ, ఖాసీం, యాదగిరి, రాజు, మోహన్‌రెడ్డి, హెన్రీ, లడ్డూ, రవి, వేణు తదితరులు పాల్గొన్నారు.

*రంగారెడ్డినగర్ డివిజన్ గురుమూర్తినగర్ సీనియర్ నాయకుడు, తెలంగాణ ఉద్యమకారులు ఇర్ఫాన్ ఆధ్వర్యంలో చోటు, ఖాసీం, అహ్మద్, ఇమ్రాన్, సలీం, ఖలీం, అబ్రార్, రసూల్, రవి, రెహ్మాన్, రహీంఖాన్‌తో పాటు వంద మంది కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జయరాం, ఓంకార్‌రెడ్డి, ఇర్ఫాన్, నాగార్జున, మడికె విజయ్ తదితరులు పాల్గొన్నారు.

*గాజులరామారం డివిజన్ బీజేపీ సీనియర్ నాయకులు సాయి, వేణు, విశాల్, మహేశ్, జావీద్, సలీం, ఇమ్రాన్ ఆధ్వర్యంలో వంద మంది కార్యకర్తలు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నేతలు కస్తూరి బాలరాజు, రషీద్‌బేగ్,అడ్వకేట్ కమలాకర్, శ్రీనివాస్‌యాదవ్, సింగారం రమేశ్, ఇబ్రహీం, సత్తీశ్, మధు, మాజీ, వీరబ్రహేంద్ర, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

కన్నులపండువగా సద్దుల బతుకమ్మ వేడుకలు

కుత్బుల్లాపూర్, దుండిగల్, అక్టోబర్ 22: కుత్బుల్లాపూర్ నియో జకవర్గంలో ఆదివారం సద్దుల బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. కుత్బుల్లాపూర్, గాజులరామారం జంటసర్కిళ్లతో పాటు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్,దుండిగల్,కొంపల్లి మున్సిపాలిటీల పరిధిలోని ప్రధానకూడళ్లల్లో చివరి రోజు సద్దుల బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. తీర్కోక్క పూలతో అలంకరించిన మహిళలు, యువతులు సాయంత్రానికి ఒక్కచోట చేర్చి ఆడిపాడారు.

వైభవంగా దేవీనవరాత్రోత్సవాలు..

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి నల్లపోచమ్మ ఆలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో ఆదివారం జరిగిన దుర్గాష్టమి ఆశ్లేష నాగబలి పూజలు చేశారు. ఐశ్వర్యాంబిక తపోవనం త్రిశక్తిపీఠం శ్యక్తానందగిరి స్వామి ఆధ్వర్యంలో వేడుకలు వైభ వంగా జరిగాయి. ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

*నిజాంపేట్ 13వ డివిజన్ ఇందిరమ్మకాలనీ ఫేస్-1లో పోచమ్మతల్లి దేవాలయంలో జరిగిన వేడుకల్లో నిజాంపేట్ మున్సిపల్ డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్‌యాదవ్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్, కార్పొరేటర్లు సురేశ్‌రెడ్డి, పావని, జగన్‌యాదవ్ పాల్గొన్నారు.

ప్రగతినగర్‌లో జరిగిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మహిళలు

నిజాంపేట్ నల్లపోచమ్మ ఆలయంలో ఆశ్లేష నాగబలి పూజల్లో పాల్గొన్న త్రిశక్తిపీఠం శ్యక్తానందగిరిస్వామి, ప్రజాప్రతినిధులు

కుత్బుల్లాపూర్‌లో బతుకమ్మ వేడుకల్లో చిన్నారులతో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

కుత్బుల్లాపూర్ డివిజన్ తెలంగాణ సర్కిల్ వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు

గాజులరామారం డివిజన్ రాంకీ మార్వెల్ వన్‌లో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మహిళలు